# ఓ మల్లి కథ

★



రచన :
శ్రీ యస్. టి. రామానుజా చార్యులు.

(గత సంచిక తరువాయి)

రామిగాడికి అందరూ బ్రహ్మరథం పట్టారు.

మల్లి తన మావపై ఓరగా చూసింది. 'ఎంత అదృష్టవంతురాల్ని' అనుకుంది. మంచి వాళ్ళను అందరూ గౌరవిస్తారు అనికూడ అనుకుంది.

ఇంతలో తమ రిక్షా దేవాలయాన్ని సమీపించింది. కలకలం ఒక్కసారిగా ఆగిపోయింది. ఆలోచనా పరంపరలను ప్రక్కకు నెట్టి రామిగాడి వెంట రిక్షా దిగింది మల్లి. అందరూ దేవాలయంలోకి వచ్చారు. అందరికీ ప్రసాదం పంచిపెట్టారు శాస్త్రిగారు. ప్రసాదం తీసుకుని అందరూ తమతమ ఇళ్ళకు దారితీసారు. దూరంగా నిల్చొనిఉన్న రామిగాడిని, మల్లిని కూర్చోమని చెప్పి మూలనున్న బుట్ట తీసుకొచ్చారు ఆ బుట్టలో ఏవో చిన్న ప్యాకెట్లు, నోట్లు, కొంత చిల్లరా ఉంది. డబ్బంతా లెక్కపెట్టి ఇచ్చి, "ఒరే నాయనా! ఇంత డబ్బు ఏం చేస్తావురా?" ఆసక్తిగా ప్రశ్నించారు.

'నాకు పుట్టబోయే సంతానానికి చదువుకై దాస్తాను' అంతేకాదు బాబూ నా సంపాదనలోంచి కూడా దాస్తాను' అన్నాడు దృఢంగా.

'మంచి ఉద్దేశం. ఈ నిర్ణయాన్ని మరువకు. సరేగాని ఆ ప్యాకెట్లు విప్పు' ఆదేశించారు.

రామిగాడు ఒక ప్యాకెట్టు విప్పుతుంటే, అందులోంచి ఒక చీటీ పడింది. 'బాబయ్యా! ఇదేదో సీటీ ఉంది, చదవండి' అంటూ శాస్త్రిగారికిచ్చాడు. ఆచీటిని ఇలా చదవసాగారు.

దొరా!

మమ్ములను క్షమించు. ఆడది ఒంటరిగా కనపడితే చాలు అల్లరి పెట్టాలని చూసాం. నీ

చేత దెబ్బలు తిన్నాం. నీ మంచి తనంచూసి మాతో పరివర్తన కలిగింది అనాథను పెళ్ళి చేసుకున్న కీర్తి దక్కింది. ఊరి పొలిమేరలో నున్న అమ్మవారి గుడి వద్ద మమ్ములను కలిస్తే మా మీద నీకు కోపం పోయినట్టు, లేకపోతే మాకు మనశ్శాంతి ఉండదు.

ఇట్లు,
నీ రాకకై తపించిపోయే
రంగన్న, మల్లన్నలు

'చూసావా నాయనా! మంచితో వాళ్ళలో ఉన్న మానవత్వాన్ని మేల్కొలిపావు. వెళ్ళు నాయనా!' ఉత్తరం మడత పెడుతూ అన్నారు శాస్త్రిగారు.

'అది కాదండి. మావ లేదన్నా కీడు జరుగుతుందో, ఏటో' అంది భయంతో మల్లి.

'మరేం పరవాలేదు తల్లీ. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు' ధైర్యం చెప్పారు శాస్త్రిగారు.

రామిగాడు శాస్త్రిగారి వద్ద సెలవు తీసుకుని మల్లినింటిలో దిగబెట్టి అమ్మవారి గుడికి బయల్దేరాడు.

♦ ♦ ♦

'ఒరే రంగన్నా! నీ తెలివి తెల్లారినట్టే ఉందిరా. తెలివైనోడివి అనుకుంటే ఏటి ఈ బుద్ధి. ఆడికి క్షమాపణలు సెప్పుకోడ మేటిరా. ఆడురానీ...ఒక్క దెబ్బతో ఆడి బుర్ర పగులద్ది' అంటూ కోపంగా కర్ర తిప్పుతున్నాడు మల్లన్న.

'మల్లూ! రామిగాడితో దెబ్బలాటకు దిగి వోడించలేం. ఆడిని మంచి సేసుకుని చెడు నావా

LPC

ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్‌వెల్
- జెట్ పంపులు -
రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.
ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.
½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.
: వివరములకు :
Grams: "NAIDUBROS" Phone: Office: 24997 Works; 22757
THE EL-P-EM INDUSTRIALS
393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002
M/s. Coimbatore Engineering Services, 139, Rastrapathi Road, Secunderabad - 3.
M/s. Sriram Enterprises, 13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

సాలు మప్పితే మా సట్టూ కిరుగుతాడు. మనం ఏది సెపితే ఆదేసేత్తాడు. అప్పుడు ఆడిని ఈడ కట్టిపారేసి న్నాయాలా...మల్లిని ఈడ్చుకొచ్చి మన కరువు తీరుసుకోవాల. ఆడిని పుట్టించిన బగమంతుడు కూడా దాన్ని రక్షించలేడు' ఆవేశంతో చెప్పుకుపోతున్నాడు రంగన్న.

'ఒరే రంగన్నా ఒస్తున్నాడురా...' కర్ర ఊపుతు చెప్పాడు మల్లన్న.

'ఒరే మల్లూ! చివరిసారిగా సెబుతున్నా, ఆడిమీద కోపం తగ్గించుకుని నాను సెప్పినట్టు సెయ్యి' చివరిసారిగా జాగ్రత్తకోసం చెప్పాడు మల్లన్న.

ఇంతలో రామిగాడు దగ్గరకు రానేవచ్చాడు. 'దొరా! మమ్మల్ని చెమించు' అని అతని పాదాలపై పడిపోయారిద్దరూ. చిన్న పిల్లల్లా వెక్కి వెక్కి ఏడుస్తున్నారు. ఆస్థితి చూసేసరికి రామిగాడికి ఎక్కడలేనిజాలి వాళ్ళ మీద పుట్టుకొచ్చింది.

'లెగండి హే. ఏటీ గొడవ? మీరేటి తప్పు సేసేరని. మనిమన్న పెతీవోడు తప్పుసేత్తాడు. తప్పుని తెలిసి బాధపడతున్నారుగా' జాలిగా మందలించాడు రామిగాడు.

'దొరా! అయితే మమ్మల్ని సెమించినట్టేగా అయితే మాతో ఇందు సేయాల' అని వాళ్ళతో తీసుకొని పోయారు. వెళ్ళకపోతే వాళ్ళేమి బాధపడతారోనని వాళ్ళ వెనుకే వెళ్ళాడు.

అది ఒక శిథిలమైన దేవాలయం. అక్కడకు ఎవ్వరూ పట్టపగలే వెళ్ళరు. పాలెపురుగుల గూళ్ళతో, పైకప్పు సగం చూస్తూ నడుస్తున్నాడు రామిగాడు. 'ఏటిదొరా! అచ్చర్యపోతున్నావ్, మా ఇల్లు' అన్నాడు మల్లన్న ఆమాటకు మరింత ఆశ్చర్యపోతూ, 'రాత్రుళ్ళు కూడా ఇక్కడే ఉంటారా?' ప్రశ్నించాడు.

'అవును దొరా! ఇల్లులేని మాకిదేఇల్లు' విచారంగా ఫోజు పెట్టి చెప్పాడు రంగన్న.

'నా ఇంటి పక్కనే కాలీ స్థలం ఉంది. అది మాతాతల నాటిది. అక్కడ గుడిసవేసుకుని ఉండకూడదా ఏటి? ఈ తుప్పల్లోని పాడైపోయిన గుడిలో ఎందుకు?' సానుభూతిగా చెప్పాడు రామిగాడు.

'అక్కర్లేదు దొరా! మీదయ మామీద ఉండాలేకాని ఎక్కడుంటే ఏటిబాబు. రండి ఇయేల మీరు మా సుట్టాలు. మీరుపెట్టిన వన్నితినాల. అదే మాతృపితి' వినయంగా మల్లన్న చెప్పాడు.

(సశేషం)


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 12-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స బుక్ స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 079.